
## డ్రాయింగ్ యొక్క ప్రతి భాగం వివరించుటలో ఏమి చెప్పాలి

**భాగము 1**

“దేవుడు ప్రతి వ్యక్తిని తనతో సహవాసంలో ఉండటానికి మరియు ఆశీర్వాదకరమైన జీవితాన్ని గడపడానికి సృష్టించాడు. దేవుడు సమస్యల మరియు బాధలతో నిండిన జీవితాన్ని రూపొందించలేదు. ”


["దేవుడు" అనే పదాన్ని వ్రాసి ఒక వ్యక్తిని గీయండి.]




**భాగము 2**

“పాపం వల్ల మానవుడు దేవుని నుండి వేరైపోయాడు. మొదటి ప్రజలు పాపం చేసారు, అప్పటినుండి ప్రతి వ్యక్తి దేవునికి వ్యతిరేకంగా పాపం చేస్తూనే ఉన్నాడు. ”


[విభజనను గీసి "పాపం" అనే పదాన్ని వ్రాయండి].



**భాగము 3**

"దేవుడు నీతిగల న్యాయాధిపతి, మరియు వారు కృప పొంది, దేవునితో తిరిగి సంబంధంలోకి రాకపోతే పాపులు ఏదో ఒక రోజు నిత్యనరకంలో వేయబడుదురు."


[బాణం గుర్తు మరియు నరకం (Hell) అనే పదము వైపు గీయండి.]




**భాగము 4**

"మనం చేయగలిగేది ఏదీ మమ్మల్ని తిరిగి దేవుని వద్దకు తీసుకురాదు లేదా కృపను సంపాదించలేము - మంచి పనులు, సంఘానికి వెళ్లడం, మతపరమైన ఆచారాలు, డబ్బు ఇవ్వడం....వీటి ద్వారా దేవుని యొద్దకు రాలేము"


[జాబితాలోని ప్రతి అంశంతో బాణాల గుర్తు గీయండి.]



**భాగము 5**

“దేవుడు మనము దేవుని యొద్దకు తిరిగి రావాలని ఒక మార్గాన్ని దేవుడే ఏర్పాటు చేయకపోతే మన పరిస్థితి నిస్సహాయముగా ఉండేది. మనము క్షమించబడటానికి దేవుని కుమారుడైన యేసు బలిగా సిలువపై మరణించాడు. మూడు రోజుల తరువాత, యేసు మృతులలోనుండి తిరిగి లేపబడ్డాడు.”


[సిలువను గీయండి.]




**భాగము 6**

“అయితే సిలువను గూర్చి తెలిస్తే సరిపోదు. ప్రతి వ్యక్తి వ్యక్తిగతంగా రక్షింపబడటానికి సిలువను ఎంపిక చేసుకోవాలి మరియు తిరిగి దేవుని యొద్దకు రావాలి. ఒక వ్యక్తి పశ్చాత్తాపం చెందాలి, అంటే పాపం విడిచిపెట్టడానికి సిద్ధంగా ఉన్నందున క్షమించబడును. పశ్చాత్తాపపడే వ్యక్తి ప్రార్థనలో దేవుణ్ణి అడగడం ద్వారా క్షమాపణ పొందవచ్చు.”

[బాణం గుర్తు గీయండి మరియు పశ్చాత్తాపం మరియు స్వీకరించండి అనే పదాలను వ్రాయండి.]



భాగము 7

"మీరు ఈ రేఖాచిత్రం ఎక్కడ ఉన్నారు ఆలోచించండి? మీరు మీ పాపముల విషయమై పశ్చాత్తాప పడినప్పుడు దేవుని క్షమాపణ పొందియున్నారా? మరియు దేవుని కొరకు నివసిస్తున్నారా? మీ జీవితంలో దేవునితో ఒక ప్రత్యేక సమయం ఉంటుంది; లేదా , మీరు ఇప్పటికీ మీ పాపంలోనే ఉంటూ దేవుని నుండి వేరుగా ఉన్నారా?"

[సమాధానం కొరకు వేచి ఉండండి. చాలా మంది ప్రజలు ఇప్పటికీ దేవుని నుండి వేరు చేయబడ్డారని అంగీకరిస్తారు.]

"మీరు ఈ తీర్మానము చేయడానికి సిద్ధంగా ఉన్నారా? - పశ్చాత్తాపం చెందడానికి, క్షమాపణ స్వీకరించడానికి మరియు దేవుని కొరకు జీవించడం ప్రారంభించడానికి సిద్ధముగా ఉన్నారా? ఇప్పుడే మీతో కలసి ప్రార్థన చేయడం ఆనందంగా ఉంది." అని ముందుకు వచ్చినవారితో చెప్పాలి.

[క్రింది పదాలతో సమానమైనదాన్ని ప్రార్థించండి:]

"ప్రభువా, నేను పాపిని మరియు నిత్యమైన శిక్షకు సరిపోయిన వాడనని తెలుసు. నేను నా పాపమును విడిచిపెట్టుటకు సిద్ధంగా ఉన్నాను. నేను అర్హతలేని వాడను ఎందుకంటే, నన్ను క్షమించమని అడుగుతున్నాను, కానీ యేసు నా కొరకు చనిపోయారు, ఎందుకంటే నీవిచ్చిన రక్షణకై వందనాలు. ఈ సమయం నుండి, నేను మీ కొరకు జీవిస్తాను."

*తరగతి నాయకుడు ప్రకటనను ప్రదర్శించిన తరువాత, తరగతి ప్రకటన యొక్క భాగాలను గురించి ఈ క్రింది వివరణలను మరి ఒకసారి వివరించాలి.*